# పాత మెరుగులు


## - పూళ్ల విశ్వనాథస్వామి

శారదా దేవి ఒకప్పుడు సుప్రసిద్ధ రచయిత్రి. ఆమె నవలల కోసం సినీ దర్శక నిర్మాతలు వరుసలో క్యూ కట్టేవారు. కానీ ఈమధ్య ఆమె ఎందుకో రచనలు చేయడం మానివేసింది. ఆమె అడ్రసే ఎవరికి తెలియదని అనుకుంటున్నారు.

అసలు పది సంవత్సరాలు క్రితం ఆమెకు ప్రసాదరావుగారితో పెళ్లి అయినప్పుడు ఆమె స్వరూపం ఎలాంటిదో తర్వాత వచ్చిన మార్పులు ఏంటో విపులంగా తెలుసుకుంటే మనకు ఒళ్లు జల్లుమంటుంది.

ప్రసాదరావుగారు "బొంబాయి టెలిఫోన్స్"లో ఇంజనీరు. శారదాదేవి డిగ్రీ చదివిందని తను పై రాష్ట్రంలో ఉండవలసిన చదువుకున్న అమ్మాయి కావాలని చేసుకున్నాడు.

బొంబాయి అనేసరికి ముందు ఆమే ఆ సంబంధం వద్దని తల్లిదండ్రులను కోరింది. చివరకు వాళ్ల మేనమామ బొంబాయిలో పనిచేస్తున్న తను చెప్పడం వలన అంగీకరించింది.



ప్రసాదరావుగారు గోరిగాంలేలో ఓ చిన్న అపార్ట్మెంటులో అద్దెకు ఉండేవాడు.

అతని ఆఫీసు చర్చి గేటు దగ్గర ఉండేది.

ఉదయాన్నే లేచి కాల కృత్యాలు తీర్చుకుని ముందు కేరేజి అమర్చేది ఆమె. అతను సరిగ్గా తొమ్మిది గంటలకు కేరేజి పట్టుకుని వెళ్ళిపోయేవాడు. అతను వెళ్లిన తర్వాత ఇంటి పనులు చూసుకుని మధ్యాహ్నం భోజనం చేసేది.

సాయంకాలం అతను వచ్చేసరికి ఏడు గంటలయ్యేది.

అంతవరకు టైం పాసవక పుస్తకాలు బాగా చదివేది.

బొంబాయిలో రెండు మూడు వార్తాపత్రికలు వచ్చేవి. అవి పట్టుకు వచ్చేవాడు ఆయన. వాటిలో అతను అద్దెకు తెచ్చిన నవలతో కాలక్షేపం చేసేది.

"మీరు లేనప్పుడు నాకు టైం పాసు అవ్వడం లేదు" అనేది.

క్రమంగా ఎదురింటివాళ్లు క్రింద ఇంటి వాళ్లతో పరిచయం అయింది.

"వాళ్ల ఎదురింటిలో ఓ మరాఠి రచయిత్రి ఉండేది. ఆమె కథలు చాలా పత్రికల్లో వచ్చేవి. వాళ్ల కిందన ఉండే రెండు పోర్షన్లలో ఇద్దరు బెంగాలీ వాళ్లు ఉండేవారు.

ఎదురింటి మరాఠి రచయిత్రి పేరు వసంత. ఆమెకు ఇరవై సంవత్సరాలు వయస్సుగల అమ్మాయి ఉండేది. ఆమె ద్వారా శారద మరాఠి నేర్చుకుంది.

రోజూ సాయంకాలం ఆమే శారద దగ్గరకు వచ్చేది. ఆమెకు ముందు హిందీ బాగా రావడం వలన మరాఠి వేగంగా నేర్చుకుంది.

కాలేజీలో చదువుకున్న రోజుల్లో హిందీ పరీక్ష పాసుకావడం మేలు అయింది అనుకుంది.

అప్పటికి ఆమె బొంబాయి వచ్చి సంవత్సరం అయింది. ఆ సంవత్సర కాలంలో మరాఠి నేర్చుకుంది. ఇపుడు వసంతగారి మరాఠి పత్రికలను కూడా చదవగల్గుతుంది.

ఒకరోజు వసంతగారే అన్నారు, "మీరు మరాఠి నుండి కథలను తెలుగులోకి అనువాదం చెయ్యకూడదు?" అని

"అంతే"

ఆ వేళనుండి శారదా దేవి మరాఠి కథలను చదవడం ప్రారంభించింది.

ముందు వసంతగారి నుండి కొన్ని కథలు తీసుకుని వాటిలో ఓ రెండు కథలను సెలెక్టు చేసింది.

ఆ రెండూ ఇతివృత్తంలో కొత్తదనంగా ఉన్నాయి. గాన అవి తెలుగులోకి అనువాదం చేయాలి అనుకుంది.

"మధ్యాహ్నం రెండు తర్వాత మనం కూర్చుందాం. మీరు నాకు కొన్ని పదాలు అర్థం చెప్పాలి!" అంది.

"అలాగే నాకు రెండు తర్వాత ఖాళీయే!" అని వసంత గారు కూడా అన్నారు.

ఇద్దరు రెండున్నరకు వసంతగారి ఇంటిలో కూర్చున్నారు. శారదాదేవి మొదటిసారి పెన్ను తెల్లకాగితాలు పట్టుకుంది.

ఆమె కథ చదువుతుంటే మెల్లగా తెలుగులోకి అనువాదం చేసింది.

మళ్లీ వసంతగారు ముందు చదివి వినిపించింది. ఆమెకు తెలుగు బాగా రాకపోయినా తను బాగా అనువాదం చేయగల్గినందుకు సంతోషించింది.

రాత్రి భోజనం వడ్డిస్తున్నప్పుడు ప్రసాదు రావుతో అంది "మీకు ఒక విషయం చెపుదామని అనుకుంటున్నాను. వసంతగారు వ్రాసిన రెండు మరాఠీ కథలను నేను తెలుగులో అనువాదం చేశాను. ఆమె ఆమోదపత్రం కూడా ఇచ్చింది. మీరు చదువుతారా?" అంది.

"అనువాదం ఎందుకు? అందులో కొద్దిగా మార్పులు చేసి నీ పేరుతోనే పంపించు. అందులో మీ ఆడవాళ్లు వ్రాస్తే ముందు తీసుకుంటారు" అన్నాడతను.

"అదెలా అవుతుంది?"

"ఎవరికైనా తెలిస్తే?"

"ఎలా తెలుస్తుంది మనం బొంబాయిలో ఉన్నాం. ఆంధ్రాలో ఏ పత్రికకు పంపినా తీసుకుంటారు".

"మళ్లీసారి అలా చేస్తాను. ఈ రెండు కథలు మాత్రం అనువాదం కథలుగానే పత్రికలకు పంపుతాను" అంది.

"అలానే" అని అన్నారతను.

ఆమె ఈసారి అనువాదం చేయడం లేదు. "వసంతగారి అమ్మాయిని పిలిపించుకుని ఆమెకు తెలియని పదాలకు అర్థాలు తెలుసుకుని కథలను అనువాదం చేయడం ప్రారంభించింది.

అతను "అందులో ఉన్నది ఉన్నట్లుగాక కొంత మార్చి పంపాలి" అని సలహా ఇచ్చాడు.

అలానే ఆయన చెప్పినట్లు మార్చి మళ్లీ వ్రాసింది.

ఆమె వ్రాసిన కథ ప్రసాదరావుగారు చదివి, "కథ చాలా బాగుంది. ఏదైనా తెలుగు వార పత్రికకు పంపించు" అని అన్నారతను.

"అంతే!"

శారదాదేవి ఇక ఆపకుండా ప్రతిరోజూ మరాఠి కథలను చదవడం, వాటి ఇతివృత్తం బాగుంటే దానిని తెలుగులోకి స్వేచ్ఛానువాదం చేయడం, పత్రికకు పంపడం ప్రారంభించింది.

ఒకరోజు ప్రసాదరావు ఆఫీసునుండి రాగానే ఆమెను పిలిచి, మన తెలుగునెల వార పత్రిక వారు కథలు పోటీని పెట్టారు! ఒక మంచి కథను పంపించు" అన్నారు.

"ఆ మర్నాడే ఓ కొత్త ఇతివృత్తం గల కథను పంపించింది ఆమె!

అలా ఆమె పంపించిన కథలలో నాలుగైదు అచ్చు అవడం. పత్రిక వారు పారితోషికం పంపించడం జరిగింది.

"కథల పోటీకి పంపిన కథ సెలక్టు అయినట్లు ఆమెకు ఫస్టు ప్రయిజు వచ్చినట్లు ఒకరోజు పోస్టుమేన్ టెలిగ్రామ్స్ తెచ్చి ఇచ్చాడు!

ఆ టెలిగ్రామ్స్ చూస్తూ ఆమె ఎంతో సంతోషించింది. ప్రసాదరావుగారి ఆనందానికి అవధులు లేకపోయాయి.

"నీవు రచయిత్రి అయిపోయావు. ఇపుడు కథలు కాక నవలలు వ్రాయి. హిందీలోను, మరాఠిలోను వచ్చిన నవలలు చదివి వాటిని తెలుగులో అనువాదంగాని, స్వేచ్ఛాను వాదంగాని చేయి" అని సలహా ఇచ్చారు.

ఆయన సలహా ప్రకారం శారదాదేవి నవలలు చదవడం ప్రారంభించింది. ఇపుడు ఆమె ఖాళీగా ఉండడం లేదు బిజీగా తయారయింది.

ఈలోగా ఆమెకు ఓ అబ్బాయి పుట్టాడు. ఆ అబ్బాయి ఆలనపాలనలో సమయం చిక్కడం లేదు. గాన ఆమె కేవలం నవలలు చదవడం ప్రారంభించింది.

"మధ్యాహ్నం వాడ్ని పడుకోబెట్టి తను నవలలు చదువుతుంది. ఈ మధ్య ఆమెకు ఓ మంచి క్లైమాక్సు నవల స్ఫురించింది.

వసంతగారి సలహాప్రకారం ఓ నవల వ్రాసింది. అది ప్రముఖ వారపత్రికకు పంపించింది.

పంపించిన రెండు నెలల్లోనే ఆ పత్రికనుండి ఆమెకు ఒక ఉత్తరం వచ్చింది. ఆమె నవలలను ప్రచురిస్తున్నట్టు!

అంతే!

నవల వారపత్రికలో వచ్చేసరికి ఆమెకు ఎన్నో ఉత్తరాలు, అభిప్రాయాలు వచ్చేవి.

ఇపుడు ఆమె ఊపిరి సలపకుండా ఉంది! ఆమెను చూస్తూ ప్రసాదరావు గర్వపడ్డాడు. ఇద్దరూ కలిసి ఎక్కడికైనా వెళ్లేవారు. ఎవరైనా ప్రశ్నలు వేస్తే ఆమె ఇవ్వవలసిన సలహాలు జవాబు ఆయన చెప్పేవారు.

"ఇలా ఒకేసారి శారదాదేవి ఎదిగిపోయింది. ఆమె నవలను సినిమా తీస్తామని ఒక నిర్మాతగారు ముందుకు రావడం, సినిమా తీయడం, ఒక్క సంవత్సరంలోనే అయిపోయాయి.


అంతే! శారదదేవి పేరు మారుమ్రోగింది.

"ఆమె ఇపుడు ప్రసిద్ధ నవలా రచయిత్రి!"

అప్పటికి నాలుగైదు నవలలు వ్రాసింది. ఆమె వ్రాస్తున్న నవలలు నాలుగు వారపత్రికల్లో సీరియల్‌గా వస్తున్నాయి.

అన్నిటిలో వైవిధ్యం ఉండడం వలన వేగంగా

నాన్నండు...! అన్నయ్యని నువ్వు పై చదువులకి అమెరికా పంపించావని తెలిసి, శనకం టూక్సోళ్లు మనింటికి వెడింగ్ కొచ్చారు.....





## సింప్లీ సూపర్బ్

ఇటీవల సాక్షి షూటింగ్స్‌లో లంచ్ బ్రేక్‌లో లోకేషన్స్‌లో భోంచేయడం మానేసి... నచ్చిన వెజిటేరియన్ హోటల్స్‌కి పరుగెడుతుంది.

మీకు నచ్చిన వంటకాలు ఏవిటి? అనడిగితే! గుత్తి వంకాయ కూర. గోంగూర పచ్చడి అంటోంది మరి గతంలో 'బిరియానీ' అన్నారుగా? అని గుర్తు చేస్తే ఎన్.వి. మీద వ్యామోహం చంపుకున్నాను. నేనే పెట్ ఏనిమల్స్‌ని పెంచుతున్నాను. ఎన్.వి. తింటుంటే అవే గుర్తుకొస్తున్నాయి అంటుంది. అంత బాధ పడలసిన అవసరం ఏమొచ్చింది అంటే? వెజ్... ఆంధ్రా వెజ్ సింప్లీ సూపర్బ్! అంటోంది.

ప్రచురణకు నోచుకున్నాయి.

మరో రెండు నవలలు సినిమాలుగా తీశారు. ఇపుడు ఆమెకు బోలెడు పని.

వరుసలో నవలలు వ్రాస్తూనే ఉంది. ఆమె ఫోటోలు పేపర్లలో రావడంతో ఆ వీధిలో వాళ్ళు తెలిసిన చుట్టాలు, స్నేహితులు ఆమెను కొనియాడారు.

"అలా నాలుగు సంవత్సరాలు అయింది" అప్పటికి ఆమె బొంబాయి వచ్చి ఏడు సంవత్సరాలు దాటింది"

ఒకరోజు బొంబాయి తెలుగు సంఘం వారు ఆమెను సన్మానం చేయాలని తలచారు.

"అందరకు ఆహ్వానాలు అందాయి".

ఒక్క ఆదివారం నాడు బొంబాయిలో ఉన్న తెలుగువాళ్లందరూ వచ్చారు!

అందులో రిటైర్డు తెలుగు ప్రొఫెసరు జానకి రామంగారు ఛైర్మన్‌గా సభను ప్రారంభించారు!

ముందు శారదాదేవిగార్ని సన్మానించారు. తర్వాత పత్రికల వాళ్ళు ఆమెను ప్రశ్నలతో ముంచెత్తారు! అభిమానులు కొందరు ఆమెను కొనియాడారు.

ఆమె చేతి సంతకం కోసం తపించిన వారందరూ ఆమె వద్దకు చేరారు.

ఈలోగా ఓ కాలేజి కుర్రవాడు లేచాడు! అతని వయసు సుమారుగా ఓ పాతిక సంవత్సరాలు ఉంటుంది.

సన్నంగా పొడవుగా ఉన్నాడు.

అతను "లా" చదువుతున్నానని చెప్పాడు.

"అధ్యక్షా నాకో సందేహం ఉంది!"

"శారదాదేవి గార్ని ఆ సందేహం అడగాలి" అన్నాడు.

"అడగండి" అని అధ్యక్షులు వారు అన్నారు. అతను వెంటనే శారదాదేవి గారి వైపు చూస్తూ -

"మేడమ్ మీరు వ్రాసిన నవల ప్రేమలేఖలు సినిమా తీశారు! దాన్ని ఓ మరాఠి రచయిత కాపీ కొట్టాడు" అని అన్నాడు.

"ఏ రచయిత?" అని ఆమె అడిగింది.

రచయిత పేరు చెప్పాడు అతను. ఆ పేరు వినగానే శారదాదేవిగారి గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి!

"మీరెలా చెప్తున్నారు?" అని మెల్లగా అడిగింది.

"నేను బొంబాయిలో పుట్టాను! మరాఠి నేర్చుకున్నాను. చిన్నప్పుడు మరాఠి స్కూల్లో చదువుకున్నాను. మరాఠి పుస్తకాలు చదువుతుంటాను.

ఈమధ్య మరాఠి నవల చదువుతుంటే మీ ప్రేమలేఖలు సినిమా గుర్తుకు వచ్చింది. ఆ రచయితకు ఉత్తరం కూడా వ్రాసాను" అనగానే శారదాదేవికి మూర్ఛపోయినంత పనైంది.

ఎలాగో ఆమె మౌనం వహించింది. ఆ సంభాషణ వింటున్న అధ్యక్షులు వారు హతాశయులైనారు!

ఎలాగో ఆనాటి సభ ముగిసింది.

శారదాదేవికి ఆ సంఘటనతో మరి కోలుకోలేదు.

ఎప్పటికైనా తన విషయం తెలిసిపోతుందని భర్త ప్రసాదరావుగారితో చెప్పింది.

ప్రసాదరావు బొంబాయి వచ్చి పదిసంవత్సరాలైంది. ఇప్పుడు ప్రమోషన్ కూడా వచ్చింది.

గాన తనకు ట్రాన్స్‌ఫరు దొరుకుతుంది. తన స్వంత ఊరు కాకినాడకు కోస్తా ఆంధ్రా సర్కిల్‌కు ట్రాన్స్‌ఫరు చేయించుకున్నాడు.

ముందుగా వెళ్లి జాయిను అయ్యాడు. శారదాదేవి రోజులు లెక్కపెట్టుకోసాగింది.

తను కూడా బొంబాయి విడచి ఎంత వేగంగా ఆ ఊరికి పోతే అంత మంచిది. లేకపోతే ఆ రచయిత తన మీద కేసు వేస్తాడు అనుకుంది.

ఆ మరునాడు అంతా కలసి కాకినాడ చేరుకున్నారు. ఇపుడు ఆమె మనసు ప్రశాంతంగా ఉంది. తన అడ్రసు ఎవరికి చెప్పలేదు. ఇంటి అడ్రసు ఎవరికి ఇవ్వలేదు,

కాకినాడ వచ్చిన తరవాత ఆమె రచనలు చేయడం మానివేసింది.

ఎందుకో పెన్ను తీస్తుంటే చేతిలో వణుకు పుడుతుంది. తను వేగంగా బొంబాయి నుంచి రావడం మేలయింది అనుకుంది.

ఇప్పుడు ఆమె ఒక్క కథ కూడా వ్రాయలేకపోతోంది. కొంతమంది తెలిసిన చుట్టాలు అడిగారు. "రచనలు చేయవచ్చు కదా!" అని.

"తన ఇద్దరు పిల్లలని చూడడం వలన టైము దొరక్క రచనలు చేయడం లేదని చెప్తుంది!

అలా ఆమె! ఆమె రచనలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. తెలుగు పత్రికల వాళ్ళ, తెలుగు పాఠకులు ఎన్నో ఉత్తరాలు వ్రాసి చివరకు విసుగు చెంది, ఆమెను మరచిపోయారు.

క్రమంగా ఆమె పేరు కాలగర్భంలో కలసిపోయి అందరూ మరచిపోయారు!

## శ్రీకాంత్ టైమ్

చిన్న నిర్మాతల పాలిట పెద్ద హీరోగా పేరు తెచ్చుకున్న శ్రీకాంత్ వరుస అపజయాలతో మళ్ళీ మంచి సినిమాల కోసం వేట ప్రారంభించాడు. కమర్షియల్ డైరెక్టర్లు ఇ.వి.వి. యస్వీలు కొంత దూరమయ్యారు. ఇప్పుడు వారికే అరకొరగా మార్కెట్ ఉంది. నిన్నే ప్రేమిస్తా దర్శకుడు షిండేని నమ్ముకుంటే మనసిస్తా.....రా అంటూ థియేటర్లో జనాల్ని అవతలికి పంపించాడు. సౌందర్యతో బాటు శ్రీకాంత్ కూడా సూప్‌లో పడ్డాడు. బహుశా టైమ్ అంటే ఇదే!

